**పత్రికాప్రకటన** **కాకినాడ , జనవరి 6, 2019.**

ప్రభుత్వం ప్రకటించిన నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళు పథకానికి సంబంధించి లేఅవుట్ ప్రిపరేషన్ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలక్టర్ కార్యాలయంలో కలక్టర్ మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి,లక్ష్మిశతో కలిసి డివిజన్ , మండల్ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా పేదలందరికీ ఇళ్ళు పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ స్థాలాలు ఉంటే ఇళ్ళ స్థలాలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలన్నారు. భూమి చదను చేయాల్సిన ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలన్నారు. లేఅవుట్ కు సంబంధించి బ్లాక్ ల విభజన, రోడ్ల మార్గాల విభజన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో లబ్దిదారులకు అనుగుణంగా భూమి లభ్యత ఉంటే గ్రౌండ్ ఫ్లోర్, భూమి లభ్యత తక్కువగా ఉండి ధర ఎక్కువగా ఉన్న చోట జి ప్లస్ 2, జి ప్లస్ 3 విధానానికి ప్రాధాన్యతనివ్వచన్నారు. వాలంటీర్ల ద్వారా లబ్దిదారులను ఇళ్ళ స్థలాలు చూసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళ స్థలాలకు సంబంధించిన భూమి ఇతర శాఖల నుండి సేకరించే సమయంలో సంబంధిత శాఖ అధికారుల అనుమతి పొందాలన్నారు. క్రొత్తగా గుర్తించిన భూమి వివరాలు వెంటనే పంపించాలన్నారు. లేఅవుట్ ప్రిపరేషన్ , భూమి చదును పనులలో మండల స్థాయిలో యంపిడిఓలు పూర్తి బాధ్యత వహించాలన్నారు. అదే విధంగా నవ శకంకు సంబంధించి కావు నేస్త, విద్యాదీవేన, వసతి దీవెన పథకాల లబ్దిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. జిల్లాలో 12 మందికి యంపిడిఓలుగా పదోన్నతులు ఇవ్వడం జరిగిందని, త్వరలో జరిగే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు జిల్లాలోని అధికారులందరూ సిద్ధం కావాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులే మండల రిటర్నింగ్ అధికారులుగా ఉంటారన్నారు. జడ్.పి.టి.సి., యం.పి.టి.సి. ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ త్వరలోనే మండల కార్యాలయాలకు సరఫరా చేయబడుతుందన్నారు. ఫిషరీస్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి 81 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, వచ్చే మార్చి నాటికి నూరు శాతం పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సిసి డ్రైన్లుకు సంబంధించి ప్రతిపాదనలు మిగిలి ఉంటే ఎన్నికల కోడ్ రాకముందే సమర్పించాలని కలక్టర్ తెలిపారు. జిల్లాలో 65 సచివాలయ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అమ్మ ఒడి పథకానికి సంబంధించి 23 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సరి చేసి పంపడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో ఈ నెల 9వ తేదీన అమ్మఒడి కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ నెల 10, 11 తేదీల్లో ఎష్యురెన్స్ కమిటీ జిల్లాకు రానుందని, 10వ తేదీన కాకినాడ, 11వతేదీన రాజమహేంద్రవరంలో అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 475 నూతన సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా స్థాలాలను గుర్తించి, నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ ఆర్.మహేష్ కుమార్, జేసి-2 జి.రాజకుమారి, జడ్.పి. సిఇఓ యం.జ్యోతి, అమలాపురం, పెద్దాపురం, కాకినాడ ఆర్.డి.ఓలు భవానీశంకర్, మల్లిబాబు, చిన్నికృష్ణ, గుడా విసి అమరేంద్రనాధ్, ఎస్.సి., బిసి కార్పొరేషన్ల ఇడిలు జివిస్ సునిత, ఎస్.వి.యస్.సుబ్బలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ( సమాచార శాఖ చే జారీ )